# Dr. B.R.R. Govt Degree College

Jadcherla, Mahabubnagar

## Department Of Telugu

## Students' Group Project Work

## 2021 -2022

## TOPIC: Neethi kathalu (Moral Stories)

Scanned with OKEN Scanner

## Dr. B. R. R. Government Degree College, Jadcherla, Mahbub Nagar

# Department of Telugu

## Certificate

Academic year 2021 - 22 Project work prescribed for BA / BCom / B.Sc first / second/third year students - **TOPIC: Neethi kathalu (Moral Stories)**

The advice of the supervisor , completed and submitted as per instructions.

| S. No | Admission No | Name Of the Student | Group | Sign |
|---|---|---|---|---|
| 1 | 20033006405514 | G.Kalpana | B.com CA T/M IInd | |
| 2 | 20033006405515 | J.Nandini | ,, | |
| 3 | 20033006405517 | J.Pooja | ,, | |
| 4 | 20033006405518 | K.Priyanka | ,, | |
| 5 | 20033006405520 | K.Laxmi Narsimulu | ,, | |
| | | | | |

This is to certify that these students have completed the above project work as a team

Supervisors

Head of the Department

Principal

PRINCIPAL
Dr.B.R.R. Government Degree College
Jadcherla

17. Name of the project: TOPIC: Neethi kathalu (Moral Stories)

**No of students Participated:5**

## Project requirement:

About the greatness of Panchatantram, it is known how the stories of the Panchatantram led the society on the right path in the old days, and how these moral stories are useful to the society in different situations like the ones we face from ancient times to today.

## Clarification of project objectives :

- To know some of the ethical stories of ancient times.
- To know the greatness of Panchatantram.
- To know the use of moral stories.
- To know how ethical stories interact with society.

## Project outcome:

From ancient times to today, we learn how the moral tales of those days are still alive. We learned about their greatness.

Scanned with OKEN Scanner

# : నీతి కథలు :

## కథ – రామలింగడి ఉపాయం

రామలింగడి పక్కింటిలో తాతాచారి ఉండేవాడు. ఆయన బాగా ధనవంతుడు. అయితే పిసినారి. పిల్లికి బిచ్చం పెట్టేవాడు కాదు. తాతాచారికి బుద్ధి చెప్పాలని రామలింగడు అనుకున్నాడు. ఉపాయం ను ఆలోచించాడు.

తాతాచారికి వినపడేలా దేవుడిని పెద్దగా ప్రార్థించసాగాడు స్వామి! ఆపదలో ఉన్నాను. నూరు వరహాలు కావాలి. ఒక్క వరహా తక్కువైనా నాకు వద్దు. దయ చూపించు స్వామి' అని అరవసాగాడు. తాతాచారి ఇది విన్నాడు. రామలింగడి దగ్గరకు వచ్చాడు. "ఏందిరా నీ బాధ. ఒక్క వరహా తగ్గినా తీసుకోవా అని అడిగాడు. తీసుకోను నాకు నూరు వరహాలు అవసరం. తగ్గితే నాకు దేనికి? అన్నాడు రామలింగడు.

తాతాచారి రామలింగడి ఉపాయం పట్టించాలని అనుకొన్నాడు. తొంభై వరహాలు మూటగట్టాడు. రామలింగడి ఇంట్లోకి గుట్టుగా విసిరేశాడు. రామలింగడు మూట విప్పి చూశాడు. వరహాలు లెక్కపెట్టాడు. తొంభై ఉన్నాయి. స్వామి తొంభై మాత్రమే దయ చూపావా? పాపం ఇంతకంటే సర్దుబాటు కాలేదా? సర్దుబాటు అయినప్పుడే మిగతావి ఇవ్వు అని పెద్దగా ప్రార్థన చేశాడు. భార్యకు డబ్బు ఇచ్చి దాచి పెట్టమన్నాడు.

తాతాచారి ఇది విని వచ్చాడు. ఏమోయ్! ఒక్క వరహా తగ్గినా తీసుకోను. అన్నావే! మరి తగ్గితే ఎట్లా తీసుకున్నావు? అని రామలింగడిని అడిగాడు.

నాకు దేవుడు ఇప్పుడిచ్చాడు? నీకేం పిచ్చి పట్టిందా? అని రామలింగడు ఎదురు తిరిగాడు. నేను తొంభై వరహాలు మూట కట్టి మీ ఇంట్లోకి విసిరేశా. మర్యాదగా నావి నాకిచ్చెయ్ అని తాతాచారి దబాయించాడు.

Scanned with OKEN Scanner

పోతారు.' అన్నాడు రామలింగడు.

తాతాచారికి రామలింగడి మోసం అర్థమైపోయింది. కోపంతో ఊగిపోయాడు. 'పద రాజు దగ్గరకు. ఆయనే న్యాయం చెప్తాడు.' అని అరిచినాడు.
నాకేం భయమా? అలాగే పోదాం. అయితే నా గుర్రం మేతకు పోయింది. నేను నడవలేను. రాజు సభకు రావాలంటే కట్టుకునేందుకు మంచి పంచె లేదు. ఏం చేసేది? అని మెలిక పెట్టాడు.

తాతాచారికి భయం పట్టుకొంది. తొందరగా రామలింగడిని తాతాచారి రాజు గారి దగ్గరకు తీసుకొని పోవాలి. తన గుర్రం ఉండనే ఉంది. ఇంట్లో కొత్త పంచె ఉంది. ఇస్తే వచ్చినట్లు వస్తాడు. తరువాత తీసుకోవచ్చు. అనుకొన్నాడు. రామలింగడు సంతోషంగా ఒప్పుకున్నాడు. గుర్రం పంచె తీసుకున్నాడు. రాజు గారి దగ్గరకు ఇద్దరూ వెళ్లారు. తాతాచారి తన గోడంతా చెప్పుకున్నాడు. తన ఎంబై వరహాలు మనకు ఇప్పించమని వేడుకున్నాడు. రాజు రామలింగడిని 'ఎందుకిలా చేశావ్' అని అడిగాడు. మహాప్రభూ! నాకేం తెలియదు. ఎవరైనా పరాయి ఇంట్లోకి డబ్బు మూట విసిరేస్తారా? ఈ పిచ్చి తాతాచారికి మతి చలించింది. ఇతని కాలం చూస్తే నేను ఎక్కి వచ్చిన గుర్రం కూడా తనదే అంటూ ఉన్నాడు. అని అన్నాడు రామలింగడు తెలివిగా.

తాతాచారి హడలిపోయాడు. వీడు పచ్చి దొంగ. ఈ గుర్రం కూడా నాదే నండి అని రాజుగారికి మొర పెట్టుకున్నాడు. సభికులు వింటున్నారు.

చూడండి మహారాజా! ఇందాక డబ్బు మూట విసిరేశానన్నాడు. ఇప్పుడు గుర్రం అడుగుతున్నాడు. ఇంకాసేపు ఉంటే నేను కట్టుకున్న

Scanned with OKEN Scanner

కూడా తనదే అనాలి వింత తీరు' అని అమాయకపడిలా వేడుక
డు రామలింగడు.

మోసం! పచ్చి మోసం! నిజంగా ఈ పంట కూడా నాదే అని తాతాచారి
తల బాదుకున్నాడు. తాతాచారికి నిజంగానే మతి చలించింది అనుకున్నాడు
రాజు. ఇలాంటి అబద్ధాలు ఎప్పుడు చెప్పవద్దని మందలించి పంపేశారు.

రామలింగడు ఇల్లు చేరాడు. చూశావా తాతాచారికి ఎలాంటి శాస్తి చేస్తానో
అని పెళ్ళాంతో నవ్వుతూ చెప్పాడు.